

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే భారత్ ప్రపంచంలో అగ్రస్థాయికి చేరుతుంది. రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH


# రాష్ట్ర పునర్నిర్మాణానికి పొలికేక

యువత అంటే రాష్ట్ర భవిత. యువశక్తి నిరుపయోగం అయితే రాష్ట్ర భవిష్యత్తే అంధకారమవుతుంది. మన రాష్ట్రంలో నెలకొన్న అధ్వాన్న పరిస్థితి నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నేటి నుంచి 'యువగళం' యాత్రను కుప్పం నుంచి ప్రారంభిస్తున్నారు. 400 రోజుల సుదీర్ఘ కాలంలో 4000 కి.మీ.లు రాష్ట్రంలో నడిచి ప్రజలతో ముఖ్యంగా యువతతో మమేకం కాదలిచారు లోకేష్ బాబు.



సైకో జగన్ రెడ్డి విధ్వంస రచనతో నిర్వీర్యమై, నిరాశ నిస్పృహలకు గురైన రాష్ట్ర యువతకు చేరువై.. వారి భావనలను, ఆలోచనలను కూలంకుషంగా అర్థం చేసుకుని, వారి నేటి పరిస్థితికి మూలాలు తెలుసుకుని, ప్రస్తుతం నెలకొన్న చీకటి మేఘాలను పారద్రోలేందుకు యువతను సమాయత్తం చేసి వారికి తమపట్ల పునర్విశ్వాసాన్ని కలిగించి, ఉజ్వల భవిష్యత్‌పై విశ్వాసాన్ని కలిగించడం యువగళం యాత్ర ఉద్దేశం. భారతదేశ చరిత్రలోనే 39 సంవత్సరాల వయసులో ఇంతటి సుదీర్ఘ కాలం, సుదీర్ఘ యాత్రకు ఉద్యమించిన మొదటి రాజకీయ నాయకుడు నారా లోకేష్ బాబు. ఈ విధంగా నేడొక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కరింప బడబోతోంది. తానేం చదివారో ఇప్పటికీ స్పష్టీకరించని, తండ్రి శవం పక్కన ముఖ్యమంత్రి పదవి కోసం బేరాలాడి ప్రతివారం విశ్రాంతి తీసుకుని పాదయాత్ర చేసిన జగన్ రెడ్డి ఒకవైపు అయితే, లోకేశ్ బాబు దీనికి పూర్తిగా భిన్నం. లోకేశ్ బాబు ప్రపంచంలోనే ఉత్తమమైన విద్యాసంస్థలైన అమెరికాలోని స్టాన్ఫర్డ్ మరియు కార్నెగి మిల్లన్ విశ్వవిద్యాలయాల్లో ఎంబీఏ, మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ లో ఉన్నత విద్యను అభ్యసించారు. రెండేళ్లపాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యునికేషన్స్ శాఖల మంత్రిగా సమగ్ర మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధించి చూపారు. 2018లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన ఎంటర్ప్రెన్యూర్‌షిప్ శిఖరాగ్ర సమావేశానికి మన దేశం తరపున ఆహ్వానించబడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వారి 'నెట్ వర్క్ ఆఫ్ గ్లోబల్ ఫ్యూచర్ కౌన్సిల్స్' కి నామినేట్ చేయబడిన ఏకైక భారతీయ రాజకీయ నాయకుడిగా లోకేశ్ బాబు ప్రసంగించారు. 2018లో 'పర్సన్ ఆఫ్ ది ఇయర్' గా స్కాచ్ అనే సంస్థ లోకేష్‌ని ఎంపిక చేసింది. మంత్రిగా పరిపాలనలో పారదర్శకతను పెంచటానికి, మెరుగైన ఫలితాలను సాధించటానికి, నీటి సరఫరా సమస్యలు వంటి పలు సమస్యలను పరిష్కరించటానికి పెద్ద ఎత్తున సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించటాన్ని ప్రవేశపెట్టారు లోకేష్. మంత్రిగా పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల్లో పెద్దఎత్తున సాంకేతిక విజ్ఞాన వినియోగాన్ని ప్రవేశపెట్టినందుకు 'కలాం సెంటర్ ఫర్ వయబుల్ ప్లానెట్ మరియు సుస్థిరాభివృద్ధి' సృజనాత్మక అవార్డును తెలుగుదేశం పార్టీ గెలుచుకుంది. తాత ఎన్టీఆర్ గారు, తండ్రి చంద్రబాబు నాయుడు గార్ల ఉన్నత వారసత్వ లక్షణాలతో సరిపెట్టుకోకుండా గత పదేళ్ళకు పైగా లోకేష్ బాబు ప్రజలతో మమేకమౌతూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిపాలనా విషయాలపై పట్టు సాధించుకున్నారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 30 ఏళ్లలో ఏనాడూ తెలుగుదేశం పోటీ చేయనప్పటికి, అక్కడ పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నో సురక్షిత స్థానాలున్నప్పటికి లోకేష్ బాబు 2019లో మంగళగిరి నుంచే పోటీ చేశారు. అపజయాన్ని చిరునవ్వుతో స్వీకరించి అక్కడి ప్రజలకు మరింత చేరువ అవటానికి కృషి చేస్తూ వచ్చారు. ఇది లోకేష్ బాబు దీక్షకు, పట్టుదలకు, వెరవనితనానికి ప్రతీక. తన వ్యక్తిత్వాన్ని, సమర్థతను తక్కువ చేసి చూపేందుకు జగన్ అనుచరగణం చేసిన కుట్రలకు జంకకుండా ఎంతో ఎత్తుకు ఎదిగి, ప్రజల్లో మరీ ముఖ్యంగా యువతలో ఎంతో అభిమానాన్ని సాధించుకున్నారు లోకేష్ బాబు. యువగళం యాత్ర సాగే 400 రోజులపాటు ప్రజల మధ్యనే ఉంటానని స్పష్టం చేశారు తెలుగుదేశం యువనేత. యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసాలను నింపి వారిని వెన్నుతట్టి భరోసా ఇవ్వటానికి లోకేష్ బాబు నేటి నుంచి చేపట్టనున్న యువగళం యాత్ర రాష్ట్ర పునర్ నిర్మాణానికి ఓ పొలికేక.



## యువనేతకు సంఘీభావంగా తరలివచ్చిన పసుపుదండు

కుప్పం: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో ఈనెల 27వతేదీనుంచి చేపట్టనున్న చారిత్రాత్మక పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి టిడిపి శ్రేణులు భారీగా కుప్పం చేరుకున్నారు. గ్రామస్థాయి నేతనుంచి పొలిట్ బ్యూరో సభ్యులవరకు నేతలు కుప్పం చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుప్పం పట్టణంలో వీధులన్నింటినీ పార్టీ శ్రేణులు టిడిపి జెండాలు, బెలూన్లు, బ్యానర్లు, స్వాగత తోరణాలతో అలంకరించడంతో పసుపువర్ణంగా మారింది. పార్టీశ్రేణులు పెద్దఎత్తున కుప్పం రావడంతో లాడ్జిలు, హొటళ్ళు నిండిపోయాయి. దీంతో కుప్పం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు తమ ఇళ్లలోనే రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన శ్రేణులకు ఆతిథ్యమిస్తున్నారు. యువనేత లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టే వరదరాజస్వామి గుడి పరిసరాలన్నీ కోలాహలంగా మారాయి. మరోవైపు కుప్పం హెచ్ పి పెట్రోలు బంకు సమీపంలో సుమారు పదెకరాల ప్రాంగణంలో బహిరంగసభ కోసం పార్టీ సీనియర్ నేతల పర్యవేక్షణలో విస్తృత ఏర్పాట్లు చేశారు. తొలిరోజు యువనేత పాదయాత్రను సుమారు భారీగా ప్రజలు వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్లుగా పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. తిరుమల దర్శనానంతరం కుప్పం బయలుదేరిన యువనేత లోకేష్ నిర్ణీత సమయానికంటే 3 గంటల ఆలస్యంగా కుప్పం చేరుకున్నారు. దారిపొడవునా పెద్దఎత్తున కార్యకర్తలు, ప్రజలు యువనేత కోసం బారులు దారితీరారు. కుప్పం ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద మహిళా కార్యకర్తలు హారతులివ్వగా, పార్టీ సీనియర్ నేతలు లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



# యువనేతకు సంఘీభావంగా తరలివచ్చిన పసుపుదండు

యువనేతకు సంఘీభావంగా తరలివచ్చిన పసుపుదండు
యువగళం పాదయాత్ర కోసం కుప్పం చేరిన పార్టీశ్రేణులు

కుప్పం: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో ఈనెల 27వతేదీనుంచి చేపట్టనున్న చారిత్రాత్మక పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి టిడిపి శ్రేణులు భారీగా కుప్పం చేరుకున్నారు. గ్రామస్థాయి నేతనుంచి పొలిట్ బ్యూరో సభ్యులవరకు నేతలు కుప్పం చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుప్పం పట్టణంలో వీధులన్నింటినీ పార్టీ శ్రేణులు టిడిపి జెండాలు, బెలూన్లు, బ్యానర్లు, స్వాగత తోరణాలతో అలంకరించడంతో పసుపువర్ణంగా మారింది.





**పసుపువర్ణంగా మారిన కుప్పం**

పార్టీశ్రేణులు పెద్దఎత్తున కుప్పం రావడంతో లాడ్జిలు, హెూటళ్లు నిండిపోయాయి. దీంతో కుప్పం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు తమ ఇళ్లలోనే రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన శ్రేణులకు ఆతిథ్యమిస్తున్నారు. యువనేత లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టే వరదరాజస్వామి గుడి పరిసరాలన్నీ కోలాహలంగా మారాయి. మరోవైపు కుప్పం హెచ్ పి పెట్రోలు బంకు సమీపంలో సుమారు పదెకరాల ప్రాంగణంలో బహిరంగసభ కోసం పార్టీ సీనియర్ నేతల పర్యవేక్షణలో విస్తృత ఏర్పాట్లు చేశారు. తొలిరోజు యువనేత పాదయాత్రను సుమారు భారీగా ప్రజలు వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్లుగా పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.



**యువనేతకు ఘనస్వాగతం**

తిరుమల శ్రీ వెంకటేశ్వరుని దర్శనానంతరం కుప్పం బయలుదేరిన యువనేత లోకేష్ నిర్ణీత సమయానికంటే 3గంటల ఆలస్యంగా కుప్పం చేరుకున్నారు. దారిపొడవునా పెద్దఎత్తున కార్యకర్తలు, ప్రజలు యువనేత కోసం బారులు దారితీరారు. కుప్పం ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద మహిళా కార్యకర్తలు హారతులివ్వగా, పార్టీ సీనియర్ నేతలు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. కుప్పంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలను లోకేష్ కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఏడుసార్లుగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు పట్టం కడుతూ వస్తున్న కుప్పం ప్రజలు యువనేత పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సహకారం అందజేస్తున్నారు. రాష్ట్రచరిత్రలో ఇదివరకెన్నడూ ఎవరూ చేపట్టని విధంగా లోకేష్ చేస్తున్న యువగళం 4వేలకిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర తెలుగుదేశం పార్టీ చరిత్రలోనే మరో మైలురాయి కానుంది.













మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన నారా లోకేష్



ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేష్ యువగళం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. ఆంక్షలతో అడ్డుకోవాలనుకోవడం దారుణం. నాడు జగన్‌కు ఆంక్షలు పెట్టి పాదయాత్ర చేసేవారా?

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

## హైడ్రో ప్రాజెక్ట్ జోలికొస్తే ఖబడ్దార్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి 27వ తారీకు నుండి చేపట్టబోయే యువగళం మహా పాదయాత్రకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో జైపూర్ జంక్షన్ నుండి ఆరు మండల నాయకులు కార్యకర్తలతో ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. మధ్య మధ్యలో మహి ళలు ఘన స్వాగతం పలుకుతూ అరకువ్యాలీ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గుండెల్లో గున్నపం దింపే రోజు దగ్గర పడిందని, వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసేందుకు లోకేష్ చేపట్టిన యువగళం మహా పాదయాత్రతో వైసిపి ప్రభుత్వం పతనం మొదలవు తుందన్నారు. గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే గుండె కాయలంటి జీఓ నెంబర్.3ను వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని గతంలో టిడిపి హయాంలో జీవో నెంబర్.3 అమలు చేసిన ఘనత టీడీపీదేనని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్.3 అమలు లోకి తీసుకు వస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చి గిరిజన ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమంపై చొరవ చూపించ కుండా విలువైన ఖనిజ సంపదను దోచుకోవడానికి ప్రయత్నం చేస్తు న్నారని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని, రాబోయే ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబుని సీఎం చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు, అరకువేలి మండల అధ్యక్షుడు శెట్టి బాబు రావు, డుంబ్రిగూడ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు పాల్గొన్నారు.

## ఓటు అమ్ముకుంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్టే: బిడిజన అప్పారావు

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టింపాడు పంచాయతీ గోపవరంలో చిట్టింపాడు స్థానిక ఉప సర్పంచ్ పాడి ధారలక్ష్మీ, డౌనూరు ఎంపిటీసి బిడిజన అప్పారావు ఆధ్వర్యంలో ఓటర్లు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటీసి బిడిజన అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసిన అభ్యర్థులను "ఓటర్లు" అని పిలుస్తారన్నారు. అర్హులైన ఓటర్లు ప్రతినిధుల ఎన్నికలలో ఓటు వేయవచ్చని నిజమైన ప్రజా స్వామ్యానికి పునాది ఓటు అని, అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దని సూచించారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న దేవి అమ్మవారి గుడి వద్ద యువగళం పాదయాత్ర విజయవంతం అవ్వాలని టిడిపి నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ మహా పాదయాత్రలో రాష్ట్ర యువత పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు గుమ్మడి గణేష్ కోరారు. ఐటీడీపీ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## నిధుల మళ్లింపు సమంజసమేనా?



ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం గడువును మరో 10 ఏళ్లు పెంచామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కులాలవారికి ప్రభుత్వ బడ్జెట్‌లో పూర్తిగా కోత పెట్టడమే కాకుండా ఇచ్చిన నిధులు కూడా నవరత్నాలకు బదిలీ చేయ డం ఎంతవరకు సమంజ సమని టిడిపి నాయకులు నందివాడ కృష్ణ బాబు ప్రశ్నించారు. గుమ్మ లక్ష్మీ పురంలో రాష్ట్ర జనాభాలో 16.4 శాతం, ఎస్సీలు 5. 3శాతం, ఎస్టీలు ఉన్నారన్నారు. అయితే ఈ మూడే ళ్లలో రూ.20 కోట్లు కోత విధించిందన్నారు.

## పాదయాత్రకు మద్దతు తెలపాలి

యలమంచిలి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్నాథ్ (జగన్ ). రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు వచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫేజ్-2 ఓటర్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. అలాగే ఈనెల 27 నుంచి "యువగళం" పేరుతో లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు అందరూ మద్దతు తెలపాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలకు తక్కువ టైం ఉందని మండల స్థాయిలో నాయకులందరూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు.

## యువగళం విజయవంతమవ్వాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక పైడితల్లమ్మ దేవాలయంలో అతని అనుచరులతో పూజలు నిర్వహించారు. పాదయాత్రలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరాడ రమణ, ముడసల శ్రీను, యువత పాల్గొన్నారు.

## రైతుల పట్ల నిరంకుశ ధోరణి మంచిదికాదు

కంచిలి మండలం ముండల పంచాయతీలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల టీడీపీ నాయకులు అన్నారు. ఇచ్ఛాపురం తెలుగుదేశం ఎమ్మెల్యే అశోక్ బాబు అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిరంకుశత్వాన్ని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బంగారు కురయ్య కామేష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి పాలన మన రాష్ట్రానికి పట్టిన ఖర్మ

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జి జయ కృష్ణ అన్నారు. వీరఘట్టం మండలం చలివేంద్ర గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమం నిర్వహించారు. వైసిపి పాలన రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడిపి అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## యువగళానికి మద్దతుగా పసుపుదండు భారీ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించే 'యువగళం' పాదయాత్రకు మద్దతుగా శ్రీకాకుళంలో పసుపుదండు కదిలింది. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కృష్ణప్పపేట సర్పంచ్ గొండు శంకర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఏడురోడ్ల జంక్షన్ వద్ద కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి శంకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ నుంచి అరసవల్లి వరకు కార్యకర్తలతో కలసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మైక్ కూడా ఏర్పాటు చేసుకునేందుకు పోలీసులు అనుమతివ్వలేదు. అరసవల్లిలో గొండు శంకర్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చి, చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. లోకేష్ పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. లోకేష్ పాదయాత్ర విజయవంత మవుతుందని చెప్పారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రను జిల్లాలోనే ముగించారని, అప్పుడు సచ్చివరీతిలో హామీలిచ్చేసి అధికారంలోకి వచ్చిన విషయాన్ని మరిచిపోయారని విమర్శించారు. టీడీపీ స్థానికంగా బలంగా ఉందని, ఈ దఫా ప్రజలు మోసపోయే స్థితిలో లేరని తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## లోకేష్ పాదయాత్రతో వైసిపికి అంతిమయాత్ర

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి అంతిమయాత్ర అని టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. తామరా పల్లి గ్రామ సమీపంలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోకేష్ పాదయాత్రకు సంఘీభావ కార్య క్రమం చేపట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా లోకేష్ పాదయాత్రను అడ్డుకోలేరన్నారు.



వైసిపి పాలనలో సామాన్యుడు బతకలేని పరిస్థితి. పెరిగిన ధరలతో ఏది కొనలేని పరిస్థితి. ఎక్కడ చూసినా అరాచకాలు. అక్రమాలు. ఇదేమిటని ప్రశ్నిస్తే కేసులు.

-వనమాడి కొండబాబు. మాజీ ఎమ్మెల్యే

## యువగళంకు మేము సైతం..



యువగళం పాదయాత్రలో పాల్గొనేందుకు జంగారెడ్డిగూడెం నుంచి కుప్పం బయలుదేరిన టీడీపీ నేతలు

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు. పడుతున్న ఇబ్బందులు స్వయంగా చూసి తెలుసుకునేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం అని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డా.దాసరి శ్యాం చంద్ర శేషు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు ఏలూరు జిల్లా నుంచి ఆహ్వానాన్ని అందుకున్న టిడిపి నేతలు కుప్పం బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య దర్శులు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు .కొత్త నాగేంద్రబాబు. బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కొండపల్లి మాట్లాడుతూ యువగళం పాద యాత్ర చరిత్రలో నిలవబోతుందని వ్యాఖ్యానించారు. పాదయాత్ర రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి విజయాత్రగా మారుతుందని ప్రజలందరూ యువగళానికి మద్దతు తెలియజేసి లోకేష్ బాబుని ఆశీర్వదించి ముందుకు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు బూస సత్యానా రాయణ , రూరల్ టిడిపి యస్సి సెల్ అధికార ప్రతినిధి తాళ్ళూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలి



చీపురుగూడెంలో విజయ ఆగ్రో ఫాంను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, టిడిపి నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు

గ్రామీణ పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలని మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చీపురుగూడెంలో విజయ ఆగ్రో ఫాంను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కూలీల అవసరం లేకుండా పూర్తి ఆటోమేటిక్ సిస్టంతో పనిచేసే పౌల్ట్రీ ఫారం రాష్ట్రంలో ఇదే మొదటిదన్నారు. ఎటువంటి వ్యాక్సిన్స్ వాడకుండా కాలుష్య రహితమైన పద్ధతిలో కోళ్ళు పెంచి మిలట్రీకి సరఫరా చేయటం గొప్ప విషయమన్నారు. నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయన వెంకటేశ్వరావు, మాజీ చీఫ్ విప్ చింతనేని ప్రభాకర్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివా సరావు, చిలుకూరి వెంకటేశ్వరావు, పౌల్ట్రీ అధినేత బొట్టు లక్ష్మణరావు దంపతుల అతిథులకు స్వాగతం పలికారు.

## చంద్రన్న పాలనకోసం ఎదురు చూపులు

రాష్ట్రంలో చంద్రన్న ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సీహెచ్ పోతేపల్లి, మద్దులగూడెం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరి గింది. మండల అధ్యక్షుడు లంకా సత్తిపండు ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో మద్దిపాటి పాల్గొన్నారు.

# బ్రిటీష్ పాలనను తలదన్నేలా జగన్ పాలన

- భీమవరం టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం
- జగన్ సొంత రాజ్యాంగంతో అరాచకలు
- నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి



భీమవరం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న సీతారామలక్ష్మి

తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకను భీమవరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గం ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి భీమవరంలోని టిడిపి కార్యాలయంపై జాతీయజెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాల నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగాన్ని నిర్మించుకుని భారతదేశ అభివృద్ధికి పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాదని బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్-1 తీసుకొచ్చి బ్రిటిష పాలను తలదన్నేలా జగన్ తన సొంత రాజ్యాంగంతో ఆరాచక పరిపాలన చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ భారత గణతంత్ర దేశంలోని రాష్ట్రాలలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేస్తుండగా ఏపీలో జగన్ తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఉన్నత న్యాయస్థానాల ద్వారా చివాట్లు తింటున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, గునుపూడి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, ఎండి నౌషాద్, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమబేగం, ఎండి షబీనా, ఐజాక్ బాబు, చెల్లబోయిన గోవింద్, మద్దుల రాము, కటికల పల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కావాలి



చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ నేతృత్వంలో బైక్ ర్యాలీ

యువగళంకు మద్దతుగా చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ నేతృత్వంలో కామవరపుకోట నుండి ద్వారకాతిరుమల వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారి సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుతూ సుమారు ౫౦౦ మోటార్ సైకిళ్ళ తో పాతూరు నుంచి ద్వారకా తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధికి ర్యాలీ చేశారు. మార్గ మధ్యలో డా.బి.ఆర్ అంబేడ్కర్ బాబు జగ్జీవన్ రామ్.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల మద్దిపాటి వెంకటరాజు.రావూరి కృష్ణ. గంటా సుధీర్, యాళ్ల సుజీవరావు, బోడ అనీష్, నత్తా నాగేంద్ర, పల్లి శ్రీను. బొబ్బర రాజ్ పాల్, చేకూరి అంకమరావు, సొంగా రోషన్ కుమార్.ఆకుమర్తి రామారావు, పగడం సౌభాగ్యవతి, తూతా లక్ష్మణరావు.సర్పంచులు పాసుమర్తి పార్థసారథి. గూడపాటి కేశవరావు.వేముల నాగేశ్వరరావు, గోరింక దాసు తదితరులు పాల్గొన్నారు.

అసమర్థ పాలన

## వైసిపి పాలనలో పేదలకు అన్ని కష్టాలే: గన్ని

వైసీపీ పాలనలో పేదలకు కష్టాలేనని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మండలంలోని కాగుపాడు గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అభి వృద్ధిని గాలికొదిలేసి ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతా రన్నారు. పాతూరి విజయకుమార్, కడియాల రవి శంకర్, ఇమ్మణ్ణి గంగాధరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసీపీ ప్రభు త్వాన్ని గద్దే దించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్ రాజు అన్నారు. గణపవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేమితో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## యువగళం పోస్టర్ ఆవిష్కరణ



లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గణపవరం మండలంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రను జయప్రదం చేయడానికి గణపవరం మండలం నుండి పెద్ద ఎత్తున యువతరం కదిలి రావాలని తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ల సుజీవరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మండలంలోని పిప్పర గ్రామంలో యువగళం పోస్టర్ను టిడిపి పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అంద్రు నరసన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పైడిమాల యుగంధర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దూలవల్లి సోమరాజు, ఉంగుటూరు ఎస్సీ సెల్ నేకూరి ఆశీర్వాదం, నిడమర్రు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓగిరాల బాబురావు, మాజీ ఎంపీటీసీ గుండుగొల్లు బాబురావు, నరేంద్రబాబు కరుణానిధి చిన్న ధర్మయ్య సీతారాములు నరేష్ యేసు రత్నం పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర ఆపేందుకు వైసిపి ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలతో అడ్డుకుంటుంది. పాదయాత్రతో వైసిపి అక్రమాలు బయటపడతాయి.
-రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



# లోకేష్ పాదయాత్రతో రాక్షస పాలన అంతం

- పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మవారికి సారె, చీర
- గంజాయి సప్లైలో రాష్ట్రం టాప్: దేవినేని ఉమా
- బిసి విభాగం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రికి పాదయాత్ర



అమ్మవారికి సారె, చీర ఇచ్చేందుకు పాదయాత్రగా వెళుతున్న టిడిపి నేతలు

నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట బిసీ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి కనక దుర్గమ్మ దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించి అమ్మవారి సన్నిధిలో 400 కొబ్బరికాయలు కొట్టి, సారె, చీర సమర్పించారు. కొల్లు రవీంద్ర మాట్లా డుతూ మూడున్నర సంవత్సరాలుగా ఒక రాక్షసుడు పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని, లోకేష్ పాదయాత్ర ద్వారా రాక్షస పాలనకు చమర గీతం పాడి, తెలుగుదేశం ప్రభుత్వ సుపరిపాలన అందించడం ఖాయమన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల యువత పక్కదారి పట్టిందన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సప్లై లో దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్ర రాష్ట్రం నిలబడిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, బచ్చుల అర్జునుడు అర్జునుడ్స్ కాగిత కృష్ణ ప్రసాద్, రావి వెంకటేశ్వరరావు, బోడె ప్రసాద్, వీరంకి వెంకట గురుమూర్తి, బొడ్డు వేణుగోపాల్, దొంతు చిన్న, పేరేపి ఈశ్వర్, వల్లూరి మధుసూదన్ రావు,దివి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు టీడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



తిరువూరు టీడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతి నేతలకు నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతి నేతలకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిరువూరు సెంటర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకు వచ్చిన చీకటి జీవో నెంబర్ 1 కాపీని రద్దు చేయాలని తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శావల దేవదత్ బోసు బొమ్మ సెంటర్‌లోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జీవో నెంబర్ 1 కాపీని అందించారు. కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామి దాసు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని హరిస్తున్న వైసిపి ప్రభుత్వం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని హరిస్తుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా స్వలాభం కోసం జీవో నెంబర్1ని తీసుకువచ్చి రాజకీయ పార్టీలతోపాటు ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ విధానాలను తక్షణమే విడనాడి జీవో నెంబర్1ని రద్దు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు డిమాండ్ చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సాంబమూర్తి రోడ్ బావాజీపేట డి మార్ట్ సమీపంలో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అనంతరం విగ్రహం ఎదుట కార్యక్రమం నిర్వహించారు. నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకూలను తల తన్నేవిధంగా సాగుతున్న జగనన్న పాలనకు ముగింపు రానున్నదన్నారు. యువగళం పేరుతో సాగమున్న లోకేష్ బాబు పాదయాత్రకు అనేక ఆంక్షలు విధిస్తూ ఆ పాదయాత్ర జరగకూడదని అడ్డంకులు సృష్టిస్తున్నా రన్నరు. కార్యక్రమంలో గంటా కృష్ణమోహన్, లుక్కా సాయిరాం గౌడ్, దెందుకూరి మురళీకృష్ణంరాజు, శ్రీనివాస్ గుప్తా, నందేటి ప్రేమ్, లబ్బా వైకుంఠం, అన్నా బత్తుల శ్రీనివాస్, సావిత్రి, నరసింహా, పిరియ సోమేశ్వరరావు, బెజవాడ తిరుపతి గౌడ్, రఘునాథ్ గౌడ్, శివకుమారి, శివమ్మ, వల్లూరి మధు, దేవర సత్యనారాయణ యాదవ్, కట్టా వేణుగోపాల్, నంబాక శివకుమార్, డి మార్ట్ రవణమ్మ, కొండపల్లి ఝాన్సీ, దేవర వెంకట్రావు, బొమ్మసాని హనుమంతరావు, కొండపావులూరి బాబు తదితరులు పాల్గొన్నారు.




జీవో 1 రద్దు చేయాలని విజయవాడలో టిడిపి నేతల ర్యాలీ

## లోకేష్ పాదయాత్ర ఒక చరిత్ర



పాదయాత్ర విజయవంతం కోరుతూ ముత్యాలంపాడు శివాలయం వద్ద బొండా ఉమా పూజలు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిఎన్‌టియూసీ కమిటీ ఆధ్వర్యంలో, టిఎన్‌టియూసీ సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న నాయకత్వంలో విజయవాడ ముత్యాలంపాడు శివాలయం వద్ద నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, మాజీ కార్పొరేటర్ త్రిమూర్తి రాజు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బొండా ఉమ మాట్లాడుతూ, శుక్రవారం కుప్పం నుంచి ప్రారంభంచనున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఒక చరిత్ర అన్నారు. ఆనాడు రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అనుమతి ఇచ్చిన రాజకీయ ఉద్యమడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి లక్కిశెట్టి శ్రీనివాసరావు, కరణం సుబ్రమణ్యం, మద్దుల కాశీ విశ్వనాథ్ , శివయ్య, శంకర్, అప్పలనాయుడు, మురళి కృష్ణం రాజు, దాసరి ఉదయశ్రీ, రమణమ్మ, రాజేష్ వెంకటేశ్వరరావు , దేవుళ్ళు, నీలి మధు, రాజ, ఆంజనేయులు, పార్థు, అశోక్, దండురి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసకర ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

ప్రజా వేదిక కూల్చివేతతో మొదలైన ఈ విధ్వంసకర ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో గీత మందిర్ సెంటర్ నుండి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.చదలవాడ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలతో సామాన్యుడి నడ్డి విరుగుతోం దన్నారు.రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటూ వారికి గడచిన మూడు న్నరేళ్లలో చేసింది శూన్యమన్నారు. కొత్తగా పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలిస్తామన్న జగన్ సర్కారు నిరుద్యోగులకు మొండి చేయి చూపుతుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వనమా పవన్ కుమార్,మాజీటి పుల్లారావు, పువ్వాడ శ్రీనివాసరావు, దేసు శ్రీనివాసరావు,కోట ప్రసాద్,షేక్ బాబు,వనమా శివ,కొత్తూరి హను మంతరావు,గట్టుపల్లి సత్యనారా యణ,గుండాల సురేష్ బాబు, రసూల్, మబు,కోపూరు బాబు, మీరావలి, ఉదయ శ్రీ,కనుమూరి లక్ష్మి,లక్ష్మి, తదితరులున్నారు.

## రోడ్డు వేయమని సంవత్సరమైన ఫలితం శూన్యం: దేవినేని

జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు వేయాలని జూలై 25 న పాదయాత్ర చేశాం. ఇదే రోడ్డులో మునగపాడు వద్ద రోడ్డు మీద గుంతలు అలానే ఉన్నాయి. సంవత్సరం అవుతున్నా రోడ్డు వేసిన పాపాన పోలేదు. మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండలం మునగం పాడులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో దేవినేని ఉమా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ఉగాదికి విశాఖపట్నం పోతున్నాడు. అక్కడ రుషికొండ బోడిగుండు చేసి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారన్నారు. తొందరలోనే వివేకానంద రెడ్డి మర్డర్ కేసు విషయాలు బయటకు వస్తాయ న్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకున్నామన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



దేశంలో రాజ్యాంగం అమలవుతున్నా... ఏపిలో మాత్రం అంబేద్కర్ రాజ్యాం అమలవడం లేదు. మూడున్నరేళ్లుగా జగన్, మంత్రులు చెప్పిదే చట్టం, శాసనంగా మారింది.
- సామిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి

## పేదల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం: మాలేపాటి



కావలి పట్టణ 6వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తిరుపతమ్మ దేవతకు మొక్కుకొని పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచే సమయంలో అక్కడి రోడ్లను, డ్రైనేజీలను, దోమల సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్నారు. అక్కడ సమస్యలపై ప్రజలతో మాట్లాడుతూ దోచుకోవడం దాచుకోవడం తప్ప ఎమ్మెల్యే కావలి పట్టణ ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ వార్డులో పరిస్థితులు ఉన్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చాక ఒక్కసారి అయినా వైసీపీ నేతలు మీ వద్దకు వచ్చారా అని ప్రశ్నించారు. త్వర లోనే టీడిపీ అధికారంలోకి రాబోతుందని ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని వారు తెలిపారు. రాష్ట్రా నికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో టీడిపిని ఆదరించి, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్ర బాబును గెలిపించుకోవాలని మాలేపాటి కోరారు. వీరితోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు వార్డు ముఖ్య నాయకులు చలంచర్ల రాజా, కత్తి సుధాకర్, దేవరకొండ వెంక టేశ్వర్లు, రమణ, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, తాళ్లూరు సుధాకర్ నాయుడు, ఉప్పాల మాలకొం డయ్య, నలమోతు శ్రీనివాసులు, బండ్ల తిరుపతి ఉన్నారు.

## జగన్‌కు ఊడిగం చేస్తారా?



మంత్రి ఆదిమూలపు సురేష్ తన పదవి కాపాడుకునేందుకు దళితులకు ద్రోహం చేసేలా జగన్‌కు ఊడిగం చేస్తున్నారని టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడిపి ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 10 వేల కోట్లు దారి మళ్లించిన వైసిపికి సబ్ ప్లాన్ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా? అని నిలదీశారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో దళితులకు ఏం ఒరగబెట్టారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. దళితులు సలహా దారులుగా పనికిరారని అసెంబ్లీ సాక్షిగా అవమానించింది జగన్మో హన్ రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. తానేం ఎస్సీ, ఎస్టీల్లా అంట రాని దాన్ని కాదంటూ మంత్రి రోజా గతంలో మాట్లాడారని, ఎస్సీ, ఎస్టీసబ్ ప్లాన్ పై అవాస్తవాలు, అసత్యాలతో వైసీపీ నేతలు ఆయా వర్గాల భవిష్యత్, భద్రతను దెబ్బతీస్తున్నారని మండి పడ్డారు. వైసీపీకి దళితులంటే మొదటి నుంచి చిన్నచూపేనని, ఓటమి భయంతోనే లోకేశ్ పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. యువగళానికి ప్రజాబలం ఉందన్న ఆయన... లోకేశ్ పాదయాత్రను అడ్డుకుంటే ప్రజల్ని అడ్డుకున్నట్టేనన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

బుచ్చిరెడ్డి పాలెం మునిసిపాలిటీ పరిధిలో 11,12 వార్డుల్లో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పోలంరెడ్డి దినేష్ పాల్గొన్నారు. కనిగిరి రిజర్వాయర్‌లో జరుగుతున్న గ్రావెల్ మాఫియా మీద నాలుగేళ్ల నుంచి టీడిపి పోరాడుతుంటే ఈరోజు మైనింగ్‌శాఖ కళ్ళు తెరిచి విచారణ చేయడం సంతోషమన్నారు. ఇప్పటికే నాశమైన కట్టలు,గుంటలు మాయమైన రిజర్వాయర్ భూమి చూసి అయినా నిజాలు బయట పెట్టాలని. ఎమ్మెల్యే అవినీతిని అంతం చేయాలని డిమాండ్ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



## అణచాలని చూస్తే రెట్టింపు ఉత్సాహం



తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా వద్లమూడి రమేష్ చౌదరి నియ మితులైన సందర్భంగా వారి మిత్ర బృందంతో కలిసి నెల్లూరు హరినాథపురంలోని నెల్లూరు పార్లమెంట్ టీడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ నివాసంలో వారిని భారీ గజమాలతో సత్కరించి ఖడ్గాన్ని బహుకరించారు. పెద్ద ఎత్తున బాణాసంచాను పేల్చి వారి సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిస్థితులు గమనించి పోరాడాల్సిన అవసరం వచ్చింది అన్న భావనతో రమేష్ చౌదరి క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చారని, రెండు పార్టీ కార్య క్రమాల్లో క్రియాశీలకంగా పనిచేశారు లేదో తన రెస్టారెంట్ పైకి అధికారులను పంపి ప్రభుత్వం బెదిరింపులకు గురి చేసిందన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభా నికి ముందు రమేష్ చౌదరికి పదవి రావడం సంతోషమని ఆయన రాష్ట్రవ్యాప్తంగా తిరిగి తనకి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తారన్నారు.

## మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తప్పించుకోలేరు: సోమిరెడ్డి



కోర్టులో జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పించుకునే పరిస్థితులు లేవని టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మూడోసారి సిబిఐ విచారణకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు గంటల పాటు సాగిన విచారణలో తన దగ్గర 161 స్టేట్‌మెంట్లు అధికారికంగా తీసుకున్నారన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గొప్పతనాలను సిబిఐ అధికారులకు వివరించానని, రికార్డ్ చేసుకున్నారని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

## ప్రజాహితం కోసమే లోకేష్ పాదయాత్ర: వద్లమూడి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి సమస్యలు ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరుతూ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వద్లమూడి రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజ చేశారు. పాదయాత్ర వ్యక్తిగతం కాదని, కులానికో మతానికో సంబంధించినది కాదని ప్రజాహితం, ప్రజా చైతన్యం కోసం నారా లోకేష్ చేపట్టిన యాత్ర అని రమేష్ చౌదరి అన్నారు.

## సూళ్లూరుపేటలో తెలుగు యువత సంబరాలు

సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం రాత్రి ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సూళ్లూరుపేటలోని పీర్ల చావిడి సెంటర్ వద్ద ఆయనతో కేక్ కట్ చేయించి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షుడు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యువగళం కోసం సైకిల్ యాత్ర

ప్రకాశం జిల్లా కంభం టీడిపి కార్యకర్త ఖాద్రి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలంటూ కంభం నుంచి గిద్దలూరులోని ఖాదర్ వలీ దర్గా వరకు గురువారం సైకిల్ యాత్ర చేపట్టాడు. ఖాద్రికి కంభం టీడిపి నేతలు యాత్ర ప్రారంభించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

యువగళం యాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం పన్నిన కుట్రలను తిప్పికొట్టి లోకేష్ చేపట్టిన పాదయాత్రను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి.
- పరిటాల సునీత, మాజీ మంత్రి



# శ్రీవారిని దర్శించుకున్న లోకేష్

## పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకున్నా: నారా లోకేష్



యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్థించినట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్ర ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో యువతకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తడానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రేపు యువగళం పాదయాత్ర ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం, రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించిన పండితులు లోకేష్ కు శేషవస్త్రం కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లోకేశ్ రాకతో తిరుమలకు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా వచ్చారు. శ్రీవారి దర్శనం అనంతరం లోకేశ్ నేరుగా కుప్పం బయలుదేరారు. రేపు ఉదయం అక్కడి శ్రీవరద రాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువగళం పాదయాత్రను ప్రారంభిస్తారు. మరో వైపు పాదయాత్రకు టీడీపీ నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడుదాం

మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాష్ట్రంలో సాగుతున్న ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాయచోటి పట్టణంలోని 10,11వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి, ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు పూర్తి అవుతున్న దోచుకో దాచుకో అనే నినాదంతో ముందుకు సాగుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి నేతలు భూకబ్జాలకు పాల్పడడం, ఇసుకను, మట్టిని అక్రమంగా తరలించడం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బోనమల ఖాదర్ వలీ, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, వతన్ నిస్సార్, ఎస్.కే.హుస్సేన్, అతావుల్లా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నమల్కాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



డోన్ మండలంలోని చిన్నమల్కాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్‌రెడ్డి హాజరయ్యారు. సీనియర్ టిడిపి నాయకులు జంగి తిమ్మయ్య యాదవ్, తలారి మద్దయ్య నాయుడు, తలారి రామాంజనేయులు, చిన్న తిమ్మయ్య, సుబ్రహ్మణ్యంశెట్టి గారు, మీసేవ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు



నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ధర్మవరం పట్టణంలోని పాండురంగస్వామి దేవాలయంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అన్నమయ్య జిల్లా తంబలపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం అంగళ్లలోని మల్లికార్జునస్వామి దేవస్థానంలో గురువారం టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు.



## యువగళం పోస్టర్ ఆవిష్కరణ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు చెప్పట్టిన యువగళం పాదయాత్ర వాల్ పోస్టర్లను గురువారం పెద్దమండ్యం అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలో టిడిపి కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, డోన్ మండల టిడిపి అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, విజయ్‌భట్, లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "సేవ్ డెమోక్రసీ.. సేవ్ ఆంధ్రప్రదేశ్

నందికొట్కూరులోని టిడిపి కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ ఆనాడు బ్రిటీష్ వాళ్లు స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణిచివేసేందుకు కుట్రలు పన్నినట్టే ప్రస్తుత ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, స్వేచ్ఛను కాలరాసేలా, రాజ్యాంగ హక్కులను హరించేలా జీవో-1ను తెచ్చి, ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, అందుకే ప్రజలంతా "సేవ్ డెమోక్రసీ - సేవ్ ఆంధ్రప్రదేశ్ - సేవ్ ఇండియా" నినాదంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## లోకేష్ పాదయాత్ర అడ్డుకోవడానికే ఈ చీకటి జీవో: ఉమన్న

టిడపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్రను కుట్రపూరితంగా అడ్డుకోవడానికి జీవో నెం1 తీసుకువచ్చారని టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆరోపించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని గురువారం కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఎన్టీఆర్ భవన్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వరకు వెళ్లి జీవో నెం1 ప్రతులను దగ్ధం చేశారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం తెచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని కోరారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాను. అందరూ బాగుండాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నాను. ఆ దేవదేవుడి ఆశీస్సులతో పాదయాత్ర ఆరంభిస్తున్నాను.

- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు: లోకేశ్

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారతీయులందరికీ నా శుభాకాంక్షలు. గణతంత్ర దేశంగా ఏర్పడి సుసంపన్నమైన, బహువిధమైన భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం. ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాల్సిన జాతీయ పండుగ.

## యువగళం విజయవంతం కావాలి



నేటి నుంచి ప్రారంభమయ్యే నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పారా సింగయ్య ఆధ్వర్యంలో గురువారం చీమకుర్తి ఇసుక వాగు సెంటర్లోని శివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలు కొట్టారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలందరూ మద్దతు తెలపాలని మన రాష్ట్రం ని జగన్ అరాచక పాలన నుండి కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నెం ప్రసాద్ గొల్లపూడి సుబ్బారావు ల. కే రాఘవరావు, ఉన్నం సుబ్బారావు, అవనిగడ్డ శేషయ్య రావిపాటి రాంబాబు, వైపీ వీరయ్య నర్రా నాగరాజు, గంగుల శివపార్వతి, ఆరుద్ర రామారావు, దావులూరి అనిల్ కొన్నగంటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాబాయ్ అక్కినేనిపై ప్రేమ గుండెల్లో ఉంటుంది

### యాదృచ్ఛికంగా అన్న మాటలే తప్ప కావాలని అనలేదు : నందమూరి బాలకృష్ణ



'అక్కినేని" ఇష్యూపై తాజాగా సత్యసాయి జిల్లా హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించారు. గురువారం హిందూపురంలో పర్యటించిన ఆయన వీర సింహారెడ్డి సక్సెస్ మీట్‌లో యాదృచ్ఛికంగా అన్న మాటలే తప్ప అక్కినేని నాగేశ్వరరావుని కించపరిచే విధంగా తానేం మాట్లాడలేదని తెలిపారు. ఏఎన్ ఆర్ ను బాబాయ్ అని పిలుస్తానని, అక్కినేనిపై ప్రేమ గుండెల్లో ఉంటుందని బయట ఏం జరిగినా నేను పట్టించుకోనని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ నుంచి క్రమశిక్షణ, ఏఎన్ ఆర్ నుంచి పొగడ్తలకు పొంగిపోకూడదనే మంచి గుణాలను అలవాటు చేసుకున్నానని వివరించారు. అక్కినేని నాగేశ్వరరావు తన పిల్లల కంటే నాపైనే ఎక్కువగా ప్రేమను కురిపించేవారని. ఇండస్ట్రీకి ఎన్టీఆర్. ఏఎన్ ఆర్ రెండు కళ్లలాంటివారని బాలకృష్ణ పేర్కొన్నారు. కొన్ని కొన్ని సార్లు ప్రసంగాల్లో దొర్లే తప్పులకు లేనిది ఉన్నట్టు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే తనకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. తన తండ్రి చనిపోయిన అనంతరం ఆయన పేరుతో ఏర్పాటు చేసిన జాతీయ అవార్డును మొట్టమొదటిసారిగా అక్కినేని నాగేశ్వరరావుకి అందించడం జరిగిందని బాలకృష్ణ గుర్తు చేసుకున్నారు.

## యువగళం విజయవంతంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని నగరి పట్టణ, రూరల్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నగరి పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నేత్ర ప్రదాత ఆదిపరాశక్తి హంసమైన నగరి శ్రీ దేశమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువగళం, పేరు మీద కుప్పం నుంచి శ్రీకాకుళం ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4000 కిలోమీటర్లు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆదిపరాశక్తి దేశమ్మతల్లికి 151 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.
గత ప్రభుత్వంలో జగన్ చేసిన పాదయాత్రకు అన్ని విధాలుగా సహకరించామని గుర్తించుకోవాలని ప్రస్తుత జగన్ ప్రభుత్వం వారిని. అధికారులను అదే రీతిలో మీరు ఎందుకు సహకరించడం లేదని కోరుతున్నామన్నారు. ప్రజలతో మమేకమవడానికి యువత కష్టాలను గుర్తించి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వారి కష్టసుఖాలను తీర్చుటకు కంకణం కట్టుకున్న నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ఆటంకాలు సృష్టించటం ఇబ్బందులు పెట్టడం శోచనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్తకంఠంతో విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, రూరల్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి, టీఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఖాదర్ భాయ్, చిత్తూరు పార్లమెంటరీ టీఎన్టియుసి అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు, దేశమ్మ ఆలయం మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బాలాజీ సీనియర్ నాయకులు గుణశేఖర్ నాయుడు, నారాయణ స్వామి, రాష్ట్ర బీసి సాధికార సమితి సభ్యులు యస్. సెంథిల్ కుమార్, నాయకులు మహేష్ బాబు, పంచాయితీ పార్టీ కార్యదర్శి వేణుబాబు, ఏ గోపిరెడ్డి, మునుస్వామి, యువత నాయకులు టిట్టి, ఎలుమలైనాయుడు, రైతు సెక్రటరీ జవహర్ రెడ్డి, మైనారిటీ పార్టీ కార్యదర్శి సలీం, మాణిక్యవాసం, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆకుల అశోక్, కిషోర్ బాబు, యువత సభ్యులు ఎం కె ఆర్ రమేష్ పాల్గొన్నారు.



పెనమలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బోడె ప్రసాద్ నాయకత్వంలో, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధిగా నియమించబడిన బోడె మనోజ్ (సన్నీ) ఆధ్వర్యంలో రేపటి 'యువగళం' పాదయాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున యువత తరలివెళ్లారు.

## తాడికొండ నియోజకవర్గంలో భారీ పాదయాత్ర



టిడిపి ఆధ్వర్యంలో తాడికొండ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఫిరంగిపురం నుంచి పేరేచర్ల వరకు జరిగిన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షుడు, తాడికొండ నియోజక వర్గ ఇన్చార్జి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలోపాదయాత్ర జరిగింది. పార్టీ నాయకులు శివన్నారా యణ, వర సింహారావు, క కోటేశ్వర రావు, పెద్ది రమేష్, నార్నే శ్రీనివాస్, ప్రసన్న, డి సుబ్బారావు, శ్రీనివాస్, శివరా మయ్య, దాసరి రాజామాస్టర్, దామచర్ల శ్రీనివాస్, నాయుడు ఓంకార్, షేక్ బాజీ, దయారత్నం, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం 3రోజుల పాదయాత్ర షెడ్యూల్

27-1-2023 (శుక్రవారం) 1వరోజు. 10-30 - కుప్పం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి వరద రాజస్వామి గుడికి చేరుకుని పూజలు.11.03 పూజ అనంతరం గుడి ఆవ రణలో పెద్దల నుంచి ఆశీర్వచనం తీసుకుని పాదయాత్ర కు శ్రీకారం. 11.30 - సమీపంలోని మసీదులో ప్రార్థనలు. 11.55- హెబ్రాన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు. 12.45- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు. 1.05- కుప్పం బస్ స్టేషన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు.1.25- కొత్త బస్ స్టేషన్ వద్ద శ్రీ పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాల కు పూలమాలలు.3.00 -హెచ్ పి పెట్రోలు బంకు సమీ పంలో బహిరంగసభ. 4.30 - ట్రాఫిక్ ఐలాండ్ జంక్షన్ నుంచి పాదయాత్ర కొనసాగింపు. కుప్పం ప్రభుత్వాసుపత్రి క్రాస్, శెట్టిపల్లి క్రాస్, బెగ్గిలపల్లి క్రాస్, పిఇఎస్ మెడికల్ కాలేజి సమీపాన క్యాంప్ సెట్ కు చేరిక. 6.45 - పిఇఎస్ మెడికల్ కళాశాల సమీపాన క్యాంప్ సైట్ కు చేరిక, విరామం.(1వరోజు 8.5కిలోమీటర్లు)

28-1-23 (శనివారం) 2వరోజు. 8.00- కుప్పం పిఇఎస్ మెడికల్ కళాశాల సమీపాన క్యాంప్ సైట్ నుంచి 2వరోజు పాదయాత్ర ప్రారంభం.9.15- బెగ్గిలపల్లిలో స్థానికులతో మాటామంతీ.11.05- కడపల్లిలో పార్టీ పెద్దలతో ఆశీర్వచనం.1.30- కలమలదొడ్డిలో భోజన విరామం - పార్టీ సీనియర్ నేతలతో సమావేశం 3.30 - కలమలదొడ్డినుంచి పాదయాత్ర కొనసాగింపు 5.00- శాంతిపురం క్యాంప్ సైట్ కు చేరిక,ప్రముఖులతో సమావేశం.6.45-2వరోజు పాదయాత్రకు విరామం. శాంతిపురంలో బస.(2వరోజు 9.3కిలోమీటర్లు)

29-1-2023 - (ఆదివారం)3వరోజు,8.00 -శాంతి పురం క్యాంప్ సైట్ నుంచి 3వరోజు యాత్ర ప్రారంభం 8.45 - ప్రముఖులతో సమావేశం.9.45 బడుమాకళ్ల పల్లెలో పార్టీ పెద్దలతో ఆశీర్వచనం.12.15- కె.గెట్టపల్లి జంక్షన్ లో స్థానికులతో మాటమంతీ.12.45, కె.గెట్ట పల్లిలో భోజన విరామం.3.00- కె.గెట్టపల్లి జంక్షన్ నుంచి పాదయాత్ర కొనసాగింపు.5.00 - చెల్దిగానిపల్లి క్యాంప్ సైట్ కు చేరిక. ప్రముఖులతో సమావేశం. 5.55- చెల్దిగానిపల్లి క్యాంప్ సైట్ లో 3వరోజు పాదయాత్రకు విరామం, బస. (3వరోజు 11కిలోమీటర్లు).

# సంపాదకీయం

పార్టీ పాటలు
https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1909  సవితా అంబేద్కర్ జయంతి. మాతృభాష మరాఠీ. ముంబైలో కబీర్ కుటుంబంలో జన్మించారు. వైద్యురాలైన ఆమె సంఘసంస్కర్త కూడా.




చైతన్యరథం
శుక్రవారం, 27 జనవరి 2023




## నొక్కుడికి కాదేది అనర్హం

మద్యపాన నిషేధం, అవినీతి నిర్మూల, పాలనలో పారదర్శకత ఇవి జగన్ అధికారం చేపట్టకముందు చేపట్టిన తర్వాత ఆర్భాటంగా చేసిన హామీలు. అన్ని హామీల మాదిరిగానే వీటిని కూడా జగన్ మనసులో ఇప్పుడు చోటే లేకుండా పోయింది. ప్రస్తుతానికి చర్చనీవసరంగా మారింది పారదర్శకత. ముఖ్యంగా టెండర్ల విషయంలో. టెండర్ల ఖరారులో న్యాయ సమీక్ష విధానాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చింది.రూ. 100 కోట్ల పైబిలుకు టెండర్లన్నీ దీని పరిధిలోకి వస్తాయని పారదర్శకత పాటిస్తామని వైసిపి సర్కార్ దండోరా వేసుకుంది. ఇందులో ముఖ్యమైనది స్కూల్ పిల్లలకు సరఫరా చేసే చిక్కిల వ్యవహారం. ఈ నెలలో ఇంతవరకు చాలామందికి జీతాలు, పెన్షన్ డబ్బులు పడనేలేదు. అప్పు పుడితేనే జీతాలు, పెన్షన్లు వేస్తామని జగన్ సర్కార్ ప్రతిసారి తేల్చేస్తుంది. కానీ చిక్కిల టెండర్ల విషయంలో మాత్రం చాలా ఉదారంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది వేరుశనగ పంట దిగుబడి బాగుంది. కొత్త టెండర్లకు వెళితే చిక్కిల ధర తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వంపై భారం కూడా తగ్గుతుంది. అయినా ఈనెల చివరితో గడువు ముగియబోతున్నా ప్రస్తుత ధరలకే పాత టెండర్లను కొనసాగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం చిక్కుల సరఫరా సక్రమంగా జరగడం లేదని, అందులో నాణ్యత ఉండటం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మొండితనానికి మారుపేరుగా పాలన సాగిస్తున్న వైసిపి సర్కార్ వారిని మళ్లీ కొనసాగించాలని పథక రచన చేసింది. వారానికి మూడు సార్లు స్కూలు పిల్లలకు పంపిణీ చేసి చిక్కీల వ్యవహారం అడ్డగోలుగా మారింది.

## ధాన్యం సేకరణపై మాట మార్చిన సర్కార్

జగన్ ప్రభుత్వంలోని మంత్రులకు విషయ పరిజ్ఞానం అంతగా ఉండదన్న విషయం చాలా సార్లు నిరూపితమైంది. పౌరసరఫరాల శాఖ మంత్రిది అదే తీరని మరో మారు రుజువయింది. ప్రభుత్వం ధాన్యం సేకరణ నిలిపివేసిందంటూ వెలువడిన వార్తలపై ఆ శాఖ మంత్రి ఇచ్చిన వివరణ అందుకు అద్దం పడుతోంది ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు మూసేసినా మరో రైతు భరోసా కేంద్రం ద్వారా తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామంటూ మంత్రి సర్దుకున్నారు. శ్రీకాకుళం విజయనగరం జిల్లాల్లో ఈ వారం ఎంత ధాన్యం సేకరించారో చెప్పాలని కోరగా పౌరసరఫరాల సంస్థ ఎండి ఆ హి వివరాలు ఇస్తారంటూ సమాధానం దాటివేశారు. తర్వాత ఆ ఎండి కూడా వివరాలు చెప్పకపోవడం కొసమెరుపు.

## దిగజారుతున్న విద్యా ప్రమాణాలు అసర్-2022 నివేదిక




శ్రీనివాస ప్రసాద్

రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ఏపిలో పాఠశాలకు వెళ్ళే వారిలో విద్యాప్రమాణాలు లేవని ' అసర్ నివేదిక - 2023'తేటతెల్లం చేస్తోంది. దీనిని ప్రభుత్వంతో పాటు పౌర సమాజం సైతం అంత సీరియస్‌గా తీసుకుంటున్న దాఖలాలు లేవు. అయిన దానికీ, కానిదానికీ సామాజిక మాధ్యమాలలో స్పందించే వివిధ సంఘాలు, కుహనా మేధావులు ఇంతటి తీవ్ర సమస్యపై స్పందించక పోవటం ఆందోళన కలిగించే అంశమే. పుట్టుకతో సంబంధం లేకుండా, ప్రతి విద్యార్థికి నాణ్యమైన పాఠశాల విద్య అందించటం ప్రభుత్వ బాధ్యత. అది నెరవేర్చడంలో విఫలం కావటమే గాక, ప్రమాణాలు పడిపోతున్నాయి అని తెలిసి కూడా ఉదాసీనంగా వ్యవహరించటం నిర్లక్ష్యానికి ప్రతీకగా భావించవచ్చు. పాఠశాల విద్య అభ్యసించే వారిలో అత్యధిక శాతం మందికి చదవటం, రాయటం అన్నది రాకపోవటం, వారంతా ' స్కూల్డ్ ఇల్లిటరేట్స్'గా మిగిలి పోవడం సాధారణ విషయంగా పరిగణిస్తే అంతకంటే ద్రోహం మరొకటి వుండదు. పాఠశాలకు వెళ్ళే వారి సంఖ్య ఏయేటి కాయేడు పెరుగుతూ వుంది. ఇది శుభపరిణామంగానే భావించాలి. అయితే ఎక్కువ మంది విద్యార్థులు కొన్ని సంవత్సరాల పాటు పాఠశాలలో చదువుతున్నా, చదవటం, రాయటం, చిన్న చిన్న లెక్కలు సైతం చేయలేక పోవటం ఆందోళన కలిగించే అంశమే. 1820 ప్రాంతంలో విద్యార్థులకు పాఠశాల కు వెళ్ళిన రెండు సంవత్సరాలలో నే చదవటం, రాయటం, లెక్కలతో పాటు జీవితానికి కావలసిన జ్ఞానం శతకాల రూపంలో నేర్పేవారు. అప్పటి మద్రాసు గవర్నర్ థామస్ మన్రో నివేదిక ఈ విషయాన్ని పొందుపరిచినట్టు చరిత్రకారులు చెబుతారు. అలా నేర్చుకోవటం లో వెనుకబడిన వారిని మాత్రమే మరో రెండు సంవత్సరాల పాటు పాఠశాలలో చదువుకునేందుకు అనుమతించేవారు. ఇప్పుడు పదవతరగతి కి వచ్చిన విద్యార్థులలో సైతం ప్రమాణాలు ఏమేరకు వున్నాయో తెలిసిందే. ' ప్రథమ్ ' అనే స్వచ్ఛంద సంస్థ దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులలో నైపుణ్యాలపై శాస్త్రీయంగా సర్వే చేసింది. ప్రతి ఏటా ఆ సంస్థ విడుదల చేసే నివేదికలు వాస్తవ పరిస్థితులకు దగ్గరగా వుంటున్నాయి. ప్రస్తుతం విద్యార్థి విజ్ఞానానికి మార్కులే కొలమానం అన్న భావజాలం వేళ్లూనుకుని వున్నది. కొన్ని సంస్థలు ఇష్టం వచ్చినట్టు మార్కులు వేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మార్కుల మత్తులో ముంచెత్తుతున్నాయి. రానురాను అది ఒక వ్యసనంలా తయారయింది. ప్రస్తుత పరిస్థితి ' సరైన సమాధానాలు కావాలంటే సరైన ప్రశ్నలు అడగాలి' అన్న ఆంగ్ల సామెతను గుర్తుకు తెస్తోంది. ఈ విధమైన పరిస్తితి పై రాజ కీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్పంది ంచాల్సిన అవసరం వుంది. ఉత్తమ సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించే ఉపాధ్యాయ సంఘాలు సైతం దీనిపై దృష్టి సారించి, పరిస్థితిని చక్కదిద్దేందుకు వారి వంతు బాధ్యత నిర్వర్తించాలి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

బాధిత ప్రజల గొంతు యువగళమైన లోకేశ్ నియంతలను
మించిన మీ రాక్షసపాలన అంతమే లక్ష్యంగా
ధ్వజమెత్తి చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నాడు.
- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి





టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని చిత్తూరు టీడీపీ కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళా విభాగం మహిళలతో కలిసి వంగలపూడి అనిత చర్చించారు.



భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం.. సర్వ మానవ సౌభ్రాతృత్వం... భారత దేశమే ప్రపంచానికి ఒక శాంతి సందేశం... కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా వందన కార్యక్రమంలో కొల్లు రవీంద్ర ఇతర టిడిపి నాయకులు

## జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని నిరసన



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్లో ఉదయం ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన



టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో, టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నటువంటి జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సాంబమూర్తి రోడ్‌లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చారు. అనంతరం విగ్రహం ఎదుట కార్యక్రమం నిర్వహించారు. లోకేశ్ పాదయాత్రకు ఆంక్షలతో అడ్డుకోవడం సిగ్గుచేటని ప్రజలంతా గమనిస్తూ ఉన్నారని, జగన్‌ను ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## లోకేశ్ 'యువగళం' పాదయాత్ర జయప్రదం చేయండి: టిఎన్ఎస్ఎఫ్



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ, పెనుగొండ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు జనవరి 27వ తేదీ కుప్పం నుంచి ప్రారంభించడం జరగనుంది. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పెనుకొండ ఇన్చార్జ్ శ్రీ బికా పార్థసారథి ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకవర్గం ప్రజలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్( టిఎన్ఎస్ఎఫ్) నాయకులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జగదీష్, పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు పార్థు యాదవ్, సాయి కిరణ్ , హరీష్ హరికృష్ణ, షబ్బీర్ మరియు బాబు తారక్ పాల్గొన్నారు.



అన్న నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కార్యాలయం వద్ద 10 మంది నిరుపేద రజక కుటుంబాల వారికి ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేశారు.

## గుంటూరు టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సీనియర్ నాయకుడు, పార్టీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు డేగల ప్రభాకర్, పార్టీ నాయకులు దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, షేక్ బాజీ, కె వెంకట మోహనరావు, జి శేషగిరిరావు, కె వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకం పడకేసింది

### విహార విలాసం.. విహంగ విలాపం!

కైకలూరు మండలం ఆటపాకలోని వలస పక్షుల ఆవాస కేంద్రం అసౌకర్యాలకు నిలయంగా మారింది. పక్షుల వివరాలు తెలిపే బోర్డులు, గూళ్లు కట్టుకునే స్టాండ్లు తుప్పుపట్టాయి. కొన్ని విరిగిపోయాయి. ఇక్కడి మ్యూజియంలో పక్షుల కూతలు వినేందుకు ఏర్పాటు చేసిన బటన్లు ఊడిపోయాయి. విదేశీ విహంగాలను వీక్షించేందుకు జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు. కానీ అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడంతో వారంతా పెదవి విరుస్తున్నారు. దీనిపై అటవీ రేంజ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సౌకర్యాల కల్పనకు రూ.10 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను సిద్ధం చేశామని, నిధులు మంజూరయ్యాక పనులు ప్రారంభిస్తామన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

యావత్ దేశం 74వ గణతంత్ర దినోత్సవవేడుకలు జరుపుకుంది. స్వాతంత్ర్య సమరయోధుల కలలు నిజమవ్వాలంటే ఉమ్మడిగా ముందుకుసాగాలని దేశవాసులకు సందేశమిచ్చారు.

- నరేంద్ర మోదీ, భారతదేశ ప్రధానమంత్రి



# కర్తవ్య మార్గంలో కవాతు

## ఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





న్యూఢిల్లీ: భారత్ 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కర్తవ్య మార్గంలో శక్తిమంతమైన కవాతును నిర్వహించారు. ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశ సైనిక పరాక్రమం, సాంస్కృతిక వైవిధ్యం, ఇతర ప్రత్యేక కార్యక్రమాలు కనిపించాయి. వలస పాలన బారి నుంచి విముక్తి పొందడాన్ని చూసిన జాతీయ రాజధాని సెరిమోనియల్ బొలేవార్డ్, కొత్తగా నామకరణం చేయబడిన కర్తవ్య మార్గం 74వ గణతంత్ర దినోత్సవానికి ఆతిథ్యమిచ్చింది. గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశానికి నాయకత్వం వహించారు. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ అల్-సిసి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ఈజిప్టు దేశాధినేతను ఆహ్వానించడం ఇదే తొలిసారి. ఈ ఆహ్వానం కైరో, న్యూఢిల్లీ మధ్య 75 సంవత్సరాల దౌత్య సంబంధాలను సూచిస్తుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర ప్రముఖులు, పెద్దసంఖ్యలో ప్రజలు, సాయుధ దళాల సభ్యులతో కలిసి ఆగస్టు సందర్భాన్ని పురస్కరించుకుని 'నారీ శక్తి' అనేది ప్రధానంగా వేడుకల జరిగాయి. ఈజిప్షియన్ సాయుధ దళాల సంయుక్త బ్యాండ్ మరియు కవాతు బృందం కూడా ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన కవాతులో పాల్గొంది. ఈజిప్షియన్ బృందంలో 144 మంది సైనికులు ఈజిప్షియన్ సాయుధ దళాల ప్రధానశాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కల్నల్ మహమూద్ మొహమ్మద్ అబ్దెల్ఫట్టా ఎల్7రసావి నాయకత్వం వహించారు. ప్రధాని జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించి, అమరవీరు లకు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించ డంతో వేడుక ప్రారంభమైంది. వివిధ ఆకృతులలో ప్రయాణించిన 50 ఎయిర్ క్రాఫ్ట్‌ల బ్యాటరీ ద్వారా వైమానిక విన్యాసా లను వీక్షించేందుకు ప్రేక్షకులు ఎదురు చూస్తుండడంతో కర్తవ్యమార్గంలో నిస్సా రమైన పొగమంచు దృశ్యమానతను తగ్గించింది.

## జర్నలిస్టు అయ్యూబ్‌కు నెలాఖరు వరకు రిలీఫ్

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ నేరాలకు సంబంధించి జర్నలిస్టు రాణా అయ్యూబ్‌కు సుప్రీంకోర్టు బుధవారం తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. జనవరి 31 తర్వాత విచారణ ప్రక్రియను ఏ తేదీకైనా వాయిదా వేయాలని ఘజియాబాద్ ప్రత్యేక సీబీఐ కోర్టును కోరింది. మొదట జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం అయూబ్‌ను నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా ఉపశమనం కోసం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని కోరింది. అయితే సీనియర్ న్యాయవాది వృందా గ్రోవర్ నుంచి పదేపదే అభ్యర్థనలు రావడంతో జనవరి 31న విచారణకు అంగీకరించింది. జనవరి 27న తన ముందు హాజరు కావాలని ఘజియాబాద్ కోర్టు అయూబ్‌కు గతంలో సమన్లు పంపింది. ఈ ఆరోపణలు దుర్మార్గమైనవని, పైగా, ఈ నేరాన్ని అధికార పరిధి ఆధారంగా ముంబైలోని కోర్టు మాత్రమే విచారణకు వస్తుంది.

## మహిళా సాధికారితపై శిఖరాగ్ర సదస్సు

### స్మృతి ఇరానీ ప్రభృతుల హాజరు



కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశాంగ శాఖ అమెరికా డిప్యూటీ మంత్రి వెండీ షెర్మాన్, అమెరికా అధ్యక్షుడి అత్యున్నత సలహాదారు నీరా టాండెన్ సహా భారత్, అమెరికాలకు చెందిన అగ్రశ్రేణి మహిళా నేతలు తొలిసారిగా గురువారం జరిగిన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ఇండియా అలయన్స్ షాటర్ సమ్మిట్ సందర్భంగా ఈ సదస్సు నిర్వహించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, షాటర్ ఫౌండేషన్ సంయుక్తంగా రోజంతా నిర్వహించిన సదస్సులో రెండు దేశాలకు చెందిన అగ్ర దౌత్యవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సులో పెట్టుబడులు పెట్టడానికి, ఆర్థికంగా బలోపేతం చేయడానికి అమెరికా, భారతదేశం ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనంగా ఈ సదస్సు నిర్వహించారు. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ప్రపంచానికే కాదు, వ్యాపారానికి కూడా మంచిది. ఇక్కడ విదేశాంగ శాఖలోని ఫాగీ బాటమ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమ్మిట్‌లో సర్జన్ జనరల్ డాక్టర్ వివేక్ మూర్తి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్, అమెరికాలోని భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధు సహా ఇరువైపుల ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. దక్షిణ, మధ్య ఆసియా సహాయ కార్యదర్శి డోనాల్డ్ లూ, ప్రముఖ భారతీయ అమెరికన్ నటుడు కల్ పెన్, అమెరికాలో ఇండియా స్ట్రాటజిక్ అండ్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నుంచి ముఖేష్ అఘి, అమెరికా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నుంచి నిషా దేశాయ్ బిస్వాల్ హాజరయ్యారు. మహిళల ఆర్థిక సాధికారత షాటర్ సమ్మిట్ కోసం తొలిసారిగా జరిగిన అమెరికా-భారత కూటమిలో షెర్మాన్ ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. వైట్ హౌస్ జెండర్ పాలసీ కౌన్సిల్ ప్రెసిడెంట్ అసిస్టెంట్, డైరెక్టర్ జెన్నిఫర్ క్లైన్ కీలకోపన్యాసం చేశారు.

## గణతంత్ర దినోత్సవంలో రికార్డుల మోత



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాలు గురువారం ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో అనేక రికార్డులు నమోదయ్యాయి. రక్షణ దళాల్లో నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం క్రింద నియమితులైన అగ్నివీరులు మొట్టమొదటిసారి గణతంత్ర దినోత్సవాల కవాతులో పాల్గొన్నారు.

గతంలో రాజ్‌పథ్‌గా పిలిచిన మార్గానికి ఇప్పుడు కర్తవ్యపథ్ అని పేరు పెట్టారు. ఈ పేరు పెట్టిన తర్వాత తొలిసారి ఇక్కడ కవాతు జరిగింది.

## 11కోట్ల కుటుంబాలకు నీటి కనెక్షన్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వం 11 కోట్ల గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్‌ను అందించిందని జలశక్తి మంత్రిత్వ శాఖ బుధవారం ట్వీట్ చేసింది. లక్ష్యంగా పెట్టుకున్న 19.3 కోట్ల కుటుంబాల్లో 56% గృహాలు అందాయని మంత్రిత్వ శాఖ డ్యాష్‌బోర్డ్ డేటా సూచిస్తుంది. సెప్టెంబర్ 2022లో, 53% కుటుంబాలు లేదా 10.2 కోట్ల కుటుంబాలు అందాయి.కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈ విజయాన్ని గురించి ట్వీట్ చేస్తూ 'ప్రధానమంత్రిజీ, మంత్రిత్వ శాఖ ద్వారా జల్‌జీవన్ మిషన్ కోసం కృషి చేసి ఈ మైలురాయిని సాధ్యం చేసిం'దన్నారు.

## మేయర్ ఎన్నికపై సుప్రీంలో పిటిషన్

న్యూఢిల్లీ: మేయర్ ఎన్నికను గడువులోగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారని పార్టీ అధికార వర్గాలు తెలిపాయి. కొందరు కౌన్సిలర్ల గొడవతో లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన ప్రిసైడింగ్ అధికారి సభను నిరవధికంగా వాయిదా వేయడంతో ఈ నెల రెండోసారి ఢిల్లీ మేయర్ ఎన్నిక నిలిచిపోయింది. ఒబెరాయ్ కోర్టును ఆశ్రయించారని, ఈ కేసు శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం ఉందని ఆప్ నేతలు తెలిపారు.

## ములాయంకు పద్మ విభూషణ్‌పై పెదవి విరుపు

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్‌కు మరణానంతరం దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌నుప్రదానం చేశారు. ఈ అవార్డుపై స్పందించిన ఎస్పీ ఎమ్మెల్యే మౌర్య 'నేతాజీ ములాయం సింగ్'కు మరణానంతరం పద్మవిభూషణ్ ఇవ్వడం ద్వారా, భారత ప్రభుత్వం నేతాజీ స్థాయిని, పనిని, దేశానికి చేసిన కృషిని అపహాస్యం చేసింది. నేతాజీని గౌరవించవలసి వస్తే, అప్పుడు అతనికి భారతరత్నతో సత్కరించి ఉండవలసింది. పార్టీ అధికార ప్రతినిధి ఐపీ సింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశా'రని ట్వీట్ చేశారు.

## నాసికా కోవిడ్ వ్యాక్సిన్ విడుదల

న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్ర సింగ్ భారత్ బయోటెక్ నాసికా కోవిడ్ వ్యాక్సిన్‌నుప్రారంభించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా ఇంట్రా నాసల్ వ్యాక్సిన్‌ను ఇక్కడి మాండవ్య నివాసంలో ప్రారంభించారు. నాసికా వ్యాక్సిన్ బీబీవీ 154 నవంబర్‌లో డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందింది. భారత్ బయోటెక్ గతంలో విడుదల చేసిన ప్రకారం, 'ఇన్‌కోవాక్' (ఐఎన్‌సీఓవీఏసీసీ) ప్రైవేట్ మార్కెట్‌లలో రూ. 800, భారత ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు సరఫరా చేయడానికి రూ. 325గా నిర్ణయించారు.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

పాక్‌కు ఆర్థిక సహాయం అందించడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పెట్టిన కఠిన షరతులకు తలొగ్గుతాం. దీనికి రాజకీయ మూల్యం చెల్లించడానికి వెనుకాడం.

- షెహబాజ్, పాక్ ప్రధాని











యువగళం పాదయాత్రకు మద్దతుగా అమెరికాలోని కాన్సాస్ కు చెందిన ఎన్నారై టీడీపీ విభాగం సభ్యులు ప్రతి రోజు 5 కిలోమీటర్ల చొప్పున 400 రోజుల పాటు పాదయాత్ర చేయనున్నారు. యువగళం పాదయాత్ర 400 రోజులపాటు 4000 కిలోమీటర్లు కొనసాగనున్న విషయం తెలిసిందే.

## భారత్ క్వాడ్‌కు చైనా దూకుడే కారణం



వాషింగ్టన్: విదేశాంగ విధానంపై స్వతంత్ర వైఖరి రూపొందించుకున్న భారత్, చైనా దూకుడు చర్యల కారణంగా తన వ్యూహాత్మక వైఖరిని మార్చుకుని నాలుగు దేశాల క్వాడ్ గ్రూపులో చేరాల్సి వచ్చిందని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో పేర్కొన్నారు. తూర్పు లడఖ్‌లో 31 నెలలకు పైగా భారతదేశం, చైనా సరిహద్దులో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు.. 2021 జూన్‌లో తూర్పు లడఖ్‌లోని గాల్వాన్ వ్యాలీలో జరిగిన ఘోరమైన ఘర్షణ తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి.

## సుష్మాపై అమెరికా మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు

వాషింగ్టన్: తన ప్రత్యర్థి, దివంగత సుష్మా స్వరాజ్‌ను తాను ఎన్నడూ 'ముఖ్యమైన రాజకీయ క్రీడాకారిణి'గా చూడలేదని, భారత ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో ప్రముఖంగా మెలిగారని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో అన్నారు. మంగళవారం మార్కెట్‌లో విడుదలైన తన తాజా పుస్తకం 'నెవర్ గివ్ ఏ ఇంచ్: ఫైటింగ్ ఫర్ ది అమెరికా ఐ లవ్'లో పోంపియో స్వరాజ్‌ను ఆమె కోసం 'గూఫ్‌బాల్', 'హార్ట్‌ల్యాండ్ పొలిటికల్ హ్యాక్' అనే అమెరికన్ యాస పదాలను ఉపయోగించి కొంత అవమానకరంగా వర్ణించారు. మొదటి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో సుష్మా 2014 మే నుంచి 2019 మే వరకు విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆమె 2019 ఆగస్టు లో మరణించారు. "భారతదేశం వైపు, నా అసలు సహచరుడు భారత విదేశాంగ విధాన బృందంలో ముఖ్యమైన ఆటగాడు కాదు. బదులుగా, నేను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడు, విశ్వసనీయ వ్యక్తితో చాలా సన్నిహితంగా పనిచేశాను.

59 ఏళ్ల -ఓల్డ్ పాంపియో తన పుస్తకంలో రాశారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన విశ్వాసపాత్రుడు. "నా రెండవ భారతీయ సహచరుడు సుబ్రహ్మణ్యం జైశంకర్. 2019 మేలో భారతదేశం కొత్త విదేశాంగ మంత్రిగా స్వాగతించాము. ఆయన మాట్లాడే ఏడు భాషలలో ఇంగ్లీష్ ఒకటి. అతని ఆంగ్లం నా కంటే కొంత మెరుగ్గా ఉంది" అని మాజీ అమెరికన్ దౌత్యవేత్త రాశారు. ఆయన ఇప్పుడు 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు.



## పారిస్-బెర్లిన్ హైస్పీడ్ రైలు సర్వీసు

ఫ్రాన్స్, జర్మనీ దేశాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైలు సర్వీసును ప్రారంభించనున్నారు. పారిస్-బెర్లిన్ నగరాల మధ్య హైస్పీడ్ రైలు సర్వీసును వచ్చే ఏడాది నుంచి నడపాలని పారిస్ నగరంలో జరిగిన రెండు దేశాల అధికారుల సమావేశం నిర్ణయించింది.

## ట్రంప్ వ్యక్తిగత ఫేస్‌బుక్ ఖాతా పునరుద్ధరణ



న్యూయార్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు సంబంధించిన వ్యక్తిగత ఫేస్‌బుక్ ఖాతాను పునరుద్ధరించారు. ఈ మేరకు ఫేస్‌బుక్ సంస్థ ప్రకటించింది. రెండేళ్ల క్రితం జనవరి ఆరో తేదీన ఆయన తిరుగుబాటు చేయడంతో ఆయన ఖాతాను సస్పెండ్ చేశారు. జనవరి ఆరు తిరుగుబాటు నేపథ్యంలో విధించిన రెండేళ్ల సస్పెన్షన్‌కు ముగింపు పలికి, రాబోయే వారాల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత ఖాతాను పునరుద్ధరించనున్నట్లు ఫేస్‌బుక్ పేరెంట్ మెటా బుధవారం తెలిపింది.

## ప్రమాదకర స్థితిలో ఉక్రెయిన్ వారసత్వ సంపద

ఉక్రెయిన్‌లోని ఒడెసాను డేంజర్ సైట్‌లో ఉన్న ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది. 11 నెలల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా దాడుల వల్ల ఒడెసాకు వారసత్వ సంపదకు ముప్పు వచ్చిందని యునెస్కో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక సంస్థ ఉక్రెయిన్‌లోని నల్ల సముద్రపు ఓడరేవు నగరం ఒడెసా చారిత్రక కేంద్రాన్ని ప్రమాదంలో ఉన్న ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చాలని నిర్ణయించింది. పారిస్‌లో జరిగిన వరల్డ్ హెరిటేజ్ కమిటీ అసాధారణ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## టామెస్ట్ వైస్ ప్రెసిడెంట్ భారతీయ సంతతి ప్రొఫెసర్



హ్యూస్టన్: అమెరికాలోని భారతీయ సంతతికి చెందిన ప్రొఫెసర్ గణేష్ ఠాకూర్ రాష్ట్రంలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తలతో కూడిన టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ (టామెస్ట్) వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ల బోర్డు మంగళవారం నాడు హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో (యూహెచ్) పెట్రోలియం ఇంజనీరింగ్ విశిష్ట ప్రొఫెసరైన ఠాకూర్‌ను ఉపాధ్యక్షుడిగా నియమించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

యూట్యూబ్‌లో ఏదైనా వీడియో చూస్తున్నప్పుడు అందులోని ఓ సీన్, సన్నివేశం చూడాలనుకుంటే ఆ పదాన్ని వీడియోలో కుడివైపు కింద ఉండే సెర్చ్‌బార్‌లో టైప్ చేస్తే దానికి సంబంధించిన విజువల్స్ వస్తాయి.

# 'కొత్త' టెక్నాలజీలు వచ్చేస్తున్నాయ్ ఇంటర్నెట్ ఫ్యూచర్ మారబోతుంది

టెక్ లవర్స్‌కి 2023 ఓ కొత్తశకం అని చెప్పొచ్చు. కొత్త సంవత్సరంలో టెక్నాలజీలో మార్పులు ఊహించని విధంగా ఉండబోతున్నాయి. వీటిలో అన్నింటికంటే ముఖ్యమైంది 'వెబ్ 3.0'. 1991లో మొదలైన వరల్డ్ వైడ్ వెబ్‌లో ఇప్పుడు లేటెస్ట్ జనరేషన్ '3.0' రాబోతుంది. 'వెబ్ 0.0'లో ఇంటర్నెట్‌లో టెక్స్ట్ ద్వారా మాత్రమే కమ్యూనికేషన్ జరిగేది. 1994 నుంచి 2000 వరకూ నడిచిన 'వెబ్ 1.0'లో ఇంటర్నెట్‌లో సెర్చింగ్ మొదలైంది. 2000 తర్వాత వచ్చిన 'వెబ్ 2.0'తో రకరకాల వెబ్సైట్లు, సోషల్ మీడియా లాంటివాటికి అవకాశం ఏర్పడింది. అయితే 2023లో రాబోతున్న 'వెబ్ 3.0'తో ఇంటర్నెట్ ఫ్యూచర్ మారబోతుంది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌లో ఇది కొత్త మార్పులు తీసుకురాగలదు. ఇంటర్నెట్‌లో ఉండే రకరకాల సైట్లు యూజర్ల డేటాను ఉపయోగించుకుంటాయి. వెబ్ 3.0లో అది కుదరదు. డేటాను ఉపయోగించుకుంటే యూజర్లకు పరిహారం చెల్లించాల్సి వస్తుంది. ఇంటర్నెట్ అందరికీ ఓపెన్, సేఫ్‌గా అందుబాటులో ఉంటుంది. ఇంటర్నెట్‌పై ఎవరూ అధికారం చెలాయించలేరు. ఇది సెక్యూరిటీ, ప్రైవసీని మరింత మెరుగుపరుస్తుంది. డీసెంట్రలైజ్డ్ అప్లికేషన్స్(డాప్స్) పేరుతో పనిచేసే కొత్త అప్లికేషన్లు రాబోతున్నాయి. ఇవి మల్టిపుల్ సర్వర్లతో పనిచేస్తాయి. ఇవి వస్తే ఇంటర్నెట్‌లో ఉండే థర్డ్‌పార్టీ యాప్స్, సాఫ్ట్‌వేర్స్‌పై ఆధారపడాల్సిన పని ఉండదు. ఇవి వెబ్సైట్లు, యాప్‌లు, మెషీన్ లెర్నింగ్, బిగ్‌డేటా, డీసెంట్రలైజ్డ్ లెడ్జర్ వంటి టెక్నాలజీల ఆధారంగా పనిచేస్తాయి. మనుషుల తరహాలో డేటాను ఉపయోగించుకుని, దాన్ని కంట్రోల్ చేస్తూ పనిచేయగలవు. వచ్చేఏడాది 'సూపర్ యాప్స్' కూడా కనువిందు చేయనున్నాయి. ఒకే యాప్‌తో పలురకాల పనులు చేసుకునే సూపర్ యాప్స్ సంఖ్య మరింత పెరగొచ్చు. 'టాటా నియో', 'జియో', 'పేటీఎం', 'ఎస్బీఐ యోనో' వంటి కొన్ని యాప్లను సూపర్ యాప్‌గా చెప్పుకోవచ్చు. ఇవి ఒకటికంటే ఎక్కువ ఫీచర్లు, సర్వీసలను అందిస్తాయి. ఇక వీటితోపాటు వచ్చే ఏడాది ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం రెట్టింపు అవుతుందని అంచనా. అలాగే ఎయిర్ ట్యాక్సీలు కూడా చాలాదేశాల్లో కనిపించబోతున్నాయి.




వచ్చే ఏడాది మొబైల్ ఫోన్స్ వాడకం, సేల్స్ దాదాపు డబుల్ అయ్యే అవకాశం ఉంది. ఆరోగ్యాన్ని మానిటర్ చేసుకోవడం కోసం కొత్త కొత్త వేరబుల్ గాడ్జెట్లు వస్తాయి. అంటే స్మార్ట్ వాచీలు, ఫిట్‌నెస్ బ్యాండ్‌తో పాటు మొండి జబ్బులను కూడా ట్రాక్ చేసే గాడ్జెట్లు వస్తాయన్నమాట.

సలహాలు



## ఒక్క సెట్టింగ్‌తో స్పామ్‌కాల్స్ బ్లాక్ చేయండి

స్టెప్ 1: మీ అండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో కాల్స్ చేసేందుకు ఫోన్ యాప్‌ని ఓపెన్ చేసి పైన మూడు చుక్కలపై క్లిక్ చేయండి.
స్టెప్ 2: సెటింగ్స్ ఆప్షన్‌పై క్లిక్ చేసి, స్పామ్ అండ్ కాల్ స్క్రీన్ ఆప్షన్‌పై నొక్కండి.
స్టెప్ 3: సీ కాలర్ & స్పామ్ ఐడి ఆప్షన్ ఆఫ్ చేస్తే ఆన్ చేయండి.
ఈ ఆప్షన్స్ మీకు పని చేయకపోతే అండ్రాయిడ్ యూజర్లు కాల్స్ స్పామ్‌గా గుర్తించవచ్చు, కొన్ని సెట్టింగ్‌లను మార్చడం ద్వారా వాటిని మాన్యువల్‌గా బ్లాక్ చేయవచ్చు.
స్టెప్ 1: మీ అండ్రాయిడ్ ఫోన్‌లో ఫోన్ యాప్‌ని తెరవండి.
స్టెప్ 2: ఇక్కడ రీసెంట్ ట్యాబ్‌పై నొక్కండి, ఇప్పుడు మీరు స్పామ్‌గా రిపోర్ట్ చేయాలనుకుంటున్న కాల్‌పై క్లిక్ చేయండి.
స్టెప్ 3: తర్వాత బ్లాక్ లేదా రిపోర్ట్ స్పామ్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

## గాడ్జెట్స్



**Realme GT 2 Pro..**
ఈ ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీని కెమెరా ప్రధాన లెన్స్ 50 మెగాపిక్సెల్స్, హ్యాండ్‌సెట్ 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 2 మెగాపిక్సెల్ మైక్రోస్కోప్ లెన్స్‌తో వస్తుంది. ఈ ఫోన్ సెల్ఫీ కోసం 32-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాను కలిగి ఉంది.




**Samsung Galaxy S22 Plus..** 5G 8GB RAM, 128GB స్టోరేజ్‌తో అన్ని కలర్ వేరియంట్‌లలో ఉంది. 50-మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 3X ఆప్టికల్ జూమ్‌తో కూడిన 10-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ కూడా ఉన్నాయి. సెల్ఫీ కోసం 10 మెగాపిక్సెల్ కెమెరా ఉంది.



**ఐఫోన్ 13..** 12 మెగా పిక్సెల్స్, అల్ట్రా వైడ్ కెమెరాను అందిస్తోంది. ఈ ఐఫోన్‌లో, వినియోగదారులకు ఫోటోగ్రాఫిక్ స్టైల్, స్మార్ట్ హెచ్‌డిఆర్ 4, నైట్ మోడ్, 4కె డాల్బీ విజన్ హెచ్‌డిఆర్ రికార్డింగ్ వంటి గొప్ప ఫీచర్లు అందించబడ్డాయి. సెల్ఫీ కోసం 12-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

**Google Pixel 7..**
ఈ ఫోన్ కెమెరా ఫీచర్స్ అదుర్స్ అని చెప్పాలి. ఫోన్ కెమెరా, మంచి పెర్ఫార్మెన్స్ ప్రాసెసర్, అద్భుతమైన ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ కెమెరా ఐఫోన్ కెమెరాకు చాలా పోటీని ఇస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీనిలో 50-మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్-యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్, 2-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్-యాంగిల్ కెమెరా ఉంది.





**Oppo ఫైండ్ X5 ప్రో..**
ఈ స్మార్ట్‌ఫోన్‌లో అత్యుత్తమ కెమెరా సెటప్ ఇవ్వడం జరిగింది. ఇది అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పని చేస్తుంది. మంచి క్లారిటీతో ఫోటో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్ కెమెరా, 50 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 13 మెగాపిక్సెల్ టెలిఫోటో కెమెరా ఉన్నాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



'నాటు నాటు పాట ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్‌కు నామినేట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. కీరవాణి, రాజమౌళికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

– చంద్రబోస్, గీత రచయిత



**13** 'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుంటుందో లేదో తెలియాలంటే మార్చి 13 వరకు వేచి చూడాల్సిందే.



## 'ఈ ప్రపంచంలో నీకన్నా గొప్పగా నన్నెవరూ చూసుకోరు'

చిత్రకారుడు శంతనుహజారికాతో అగ్ర నాయిక శృతిహాసన్ ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఈ జంట ముంబయిలో సహజీవనం సాగిస్తున్నారని తెలిసింది. సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే శృతిహాసన్ తమ అనుబంధం విషయంలో ఎలాంటి దాపరికాల్ని ప్రదర్శించదు. ఎప్పటికప్పుడు సోషల్‌మీడియా ద్వారా బాయ్‌ఫ్రెండ్ శంతన్ హజారికాకు సంబంధించిన విషయాల్ని పంచుకుంటుంది. తాజాగా అతనితో కలిసి తీయించుకున్న ఓ ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ చేసింది. దీనికి ఓ భావోద్వేగభరితమైన వ్యాఖ్యానాన్ని జోడించింది. 'నువ్వే నా సర్వస్వం. ఈ ప్రపంచంలో నీకన్నా గొప్పగా నన్నెవరూ చూసుకోరు' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవల తెలుగులో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' 'వీరసింహా రెడ్డి' చిత్రాలతో శృతిహాసన్ మంచి విజయాల్ని దక్కించుకుంది.



## పవన్ కల్యాణ్ న్యూ లుక్ అందుకోసమేనా..?

పవన్ కల్యాణ్ పొలిటికల్ క్యాంపెయిన్ చేపట్టేందుకు సిద్ధం చేయించిన వారాహి వాహనానికి కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద పూజలు జరిపించిన విషయం తెలిసిందే. ఈ ఫొటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం హరిహరవీరమల్లు సినిమా చేస్తున్నాడు. మొన్నటి దాకా వీరమల్లు గెటప్‌లో లాంగ్ హెయిర్‌తో ఉన్న పవన్ కల్యాణ్ మేకోవర్ మార్చేశాడు. పవన్ ఎవరూ ఊహించని విధంగా రెగ్యులర్ లుక్‌లో కనిపించేసరికి అభిమానులు ఒక్కసారిగా డైలమాలో పడిపోయారు. అయితే పవన్ కొత్త లుక్‌లో కనిపించడం వెనుక ఉన్న రహస్యం ఇదేనంటూ ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ రౌండప్ చేస్తోంది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ తొలి టీ20 మ్యాచ్ జనవరి 27న జరగనుంది.



## ఐసీసీ 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' సూర్యకుమార్ యాదవ్

భారత బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ప్రతిష్ఠాత్మక ఐసీసీ 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో రికార్డులు బద్దలు కొడుతూ సంచలనం సృష్టిస్తున్న సూర్యకుమార్ ఇంగ్లండ్‌కు చెందిన సామ్ కరన్, పాకిస్థాన్ కీపర్,బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్, జింబాబ్వేకు చెందిన సికిందర్ రజాతో పోటీపడి అవార్డును సొంతం చేసుకున్నాడు. స్కై(ఎస్‌కేవై)'గా ప్రసిద్ధుడైన 32 ఏండ్ల సూర్యకుమార్ ఒకే ఏడాదిలో టీ20 ఫార్మాట్‌లో వెయ్యి పరుగులు సాధించిన ఘనతను అందుకున్నాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్

(సా.7.00 నుంచి)

# డబ్ల్యూపీఎల్ @ రూ.4669 కోట్లు

# బీసీసీఐకి కాసుల పంట

మహిళల క్రికెట్‌లో నూతన అధ్యాయం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎవరు ఊహించని విధంగా మహిళల ఐపీఎల్ జట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)పై కాసుల వర్షం కురిపించాయి. ఐదు జట్ల కోసం బుధవారం జరిగిన బిడ్డింగ్‌లో రికార్డు ధరలకు జట్లు అమ్ముడుపోయాయి. మొత్తంగా ఐదు జట్ల కోసం రూ.4669 కోట్లు ఫ్రాంచైజీలు ఖర్చు చేశాయి. ఐపీఎల్‌లో జట్టు కొనుగోలు చేయడంలో విఫలమైన ప్రముఖ కార్పొరేట్ కంపెనీ అదానీ స్పోర్ట్స్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎట్టకేలకు అహ్మదాబాద్ జట్టును ఏకంగా రూ.1289 కోట్లకు తీసుకోవడం ద్వారా తమ ఆగమనాన్ని ఘనంగా చాటిచెప్పింది. మిగతా ఫ్రాంచైజీ విషయానికొస్తే.. ఇండియావిన్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(ముంబై, 913 కోట్లు), రాయల్ చాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(బెంగళూరు, 901 కోట్లు), జెఎస్‌డబ్ల్యూ జీఎమ్ఆర్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఢిల్లీ, 810 కోట్లు), క్యాప్రి గ్లోబల్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్(లక్నో, 757 కోట్లు) జట్లను కొనుగోలు చేశాయి. ముంబైలో జరిగిన బిడ్డింగ్‌లో ఐపీఎల్ నుంచి ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నో ఫ్రాంచైజీలు డబ్ల్యూపీఎల్‌లోకి ప్రవేశించాయి. ఇందులో అదానీ కంపెనీ 1289 కోట్లతో అందరికంటే ఎక్కువ బిడ్డింగ్‌తో టాప్‌లో నిలిచింది. మొత్తం ఐదు జట్ల సమాహారంతో మార్చిలో వుమెన్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) అభిమానుల ముందుకు రాబోతున్నది. ఇప్పటికే రూ.951కోట్లతో డబ్ల్యూపీఎల్ మీడియా ప్రసార




హక్కులను రిలయన్స్ కంపెనీకి చెందిన వయాకామ్ 18 సంస్థ దక్కించుకుంది. దీని ద్వారా ఐపీఎల్ తర్వాత అత్యంత ఖరీదైన లీగ్‌గా డబ్ల్యూపీఎల్ నిలిచింది. ఈ కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



జీసీ, బడుగు వర్గాలకు రాజ్యాధికారం దక్కాలంటే..తెలుగుదేశం మరలా అధికారంలోకి రావాలని. ఎన్టీఆర్ వచ్చాకే తెలంగాణలో బీసీలకు, పేదలకు సామాజిక, రాజకీయ న్యాయం జరిగింది. చంద్రబాబు ఐటీ ఆర్థికాభివృద్ధి ఫలాలతోనే నేటి ప్రభుత్వం మనుగడ సాధిస్తుంది -కాసాని జ్ఞానేశ్వర్, టీటీడీపీ అధ్యక్షుడు

LISTEN WATCH

# స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరాలి



యావత్ భారతదేశంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు వర్గాలకు చేరవేసే విధంగా పాలకులు తమ విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ భవన్ లో 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఎన్టీఆర్ చిత్రపటాలకు పుష్పాంజలి అర్పించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎంతో మంది మహానుభావులు కంకణ బద్ధులై దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి కృషి చేశారన్నారు. బ్రిటిష్ వారి పాలనలో బానిసలుగా ఉన్న మనకు.. మనకు మనమే పాలన చేసుకొని రాజ్యాధికారం వెలు_న్నామంటే అది ఆ మహనీయుల త్యాగల ఫలితమే అని అన్నారు. నిస్వార్థంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు బాటలో మనం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని వెల్లడించారు.

పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేర్ రెడ్డి మాట్లాడుతూ..

ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ, తిరిగే స్వేచ్ఛ వంటి హక్కులను మహనీయుడు అంబేద్కర్ రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. భారతదేశం జనాభా చైనాను దాటినందున అదే స్థాయిలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్టీఆర్ రాజ్యాంగాన్ని తూ.చా. తప్పకుండా ఆచరించారని.అదే బాటను చంద్రబాబు అనుసరించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ.. జాతీయ ఆదాయం పెరుగుతున్నప్పటికీ అది అందవలసిన ప్రజలకు అందడం లేదని అన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే నినాదం ఇచ్చి ప్రజాస్వామ్యానికి కొత్త అర్థాన్ని ఎన్టీఆర్ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరి సుబ్బారావు, ఆజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, జక్కలి ఐలయ్య యాదవ్, శ్రీపతి సతీశ్ కుమార్, కాసాని వీరేశ్, జాటోతు ఇందిరా, షకీలా రెడ్డి, ముంజా వెంకటరాజం గౌడ్, అశోక్ కుమార్ గౌడ్, అశోక్ కుమార్, లీలావతి పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు

వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్‌లోని వెల్లంకి దగ్గర 74వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. రాజ్యాంగ రూపకర్తలు ఆశయాలను నెరవేరుద్ధం. మన దేశప్రజలందరూ ఆనందంగా ఆత్మగౌరవంతో సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశఉన్నతికి పాటుపడదాం. ఈ కార్యక్రమము లో నాయకులూ సికింద్రాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రాజా చౌదరి, సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ , రేఖ రాణి, డివిజన్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున నాయుడు, దొడ్డపనేని సతీష్, రఘు యాదవ్, దండు సత్యనారాయణ, కోయ సాయి, శ్రావణ్ కుమార్, కుమార్, ఆకాష్, ప్రతాప్, శివ, సాత్విక్ నాయుడు, వెంకటేష్, శివ ప్రసాద్, కోమటి శ్రీను, కావూరి రాఘవ, లక్ష్మినారాయణ, విజయ్, కిషోర్, శేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా రిపబ్లిక్ డే ఉత్సవాలు



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏరువ సాంబశివ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా శ్రీ కట్ల వెంకటేష్ గౌడ్ విచ్చేసి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర త్రివర్ణ పతాకం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రామారావు, నవీన్, శ్రావణ్, వెంకట సాయి, అభిలాష్, కిరణ్, రాఘవ, సుందరం, సతీష్, నాగరాజు, బి కే లాల్ తదితరులు పాల్గొని జెండా వందనం చేశారు.

# టిడిపి అధికారంలోకి వస్తేనే బడుగులకు న్యాయం



బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలంటే తెలంగాణ రాష్ట్రంలో మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో ఈ వర్గాలకు ఎన్టీఆర్ వచ్చాకే సామజిక, రాజకీయ న్యాయం జరిగిందని చెప్పారు. గురువారం తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో.. మహబూబ్ నగర్ జిల్లా దేవర కద్ర నియోజకవర్గానికి చెందిన వివిధ కులాల సంఘాల, వివిధ పార్టీల నాయకులు టీడీపీలో చేరారు. వీరికి తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. పటేల్, పట్వారీ, భూస్వామ్య కబంధ హస్తలలో నలిగిపోతున్న తెలంగాణ ప్రజలకు 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఊపిరిని ఇచ్చిందన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు, మండలాల ఏర్పాటు, రెండు రూపాయలకు కిలో బియ్యం, హార్స్ పవర్ కరెంటు సప్లయ్, మహిళలకు ఆస్తి హక్కు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఆ వర్గాలను ప్రభుత్వ పాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత కూడా ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కిందన్నారు. పేద్ వర్గాల ప్రజలకు మేలు కలిగేలా దేశంలో మొట్టమొదటి సారిగా వినూత్నమైన సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ ఆత్మగౌరవం తీసుకువస్తే, చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కేంద్రంగా ఐటి రంగాన్ని అభివృద్ధి పర్చి యువత భవితకు ఆత్మ స్థైర్యం కల్పించారని జ్ఞానేశ్వర్ గుర్తు చేశారు. చంద్రబాబు నాడు విజన్ 2020 ప్రణాళికతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని పెంచుతూ నాటిన మొక్కలు నేడు చెట్లయి వాటి ఫలాలను నేటి ప్రభుత్వం అనుభవిస్తుందని అన్నారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు, మంచి చేసే ఎన్నో పథకాలను అమలు చేస్తే నేటి పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మోసపూరిత పథకాలతో ప్రజలను ముంచుతున్నాయని విమర్శించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల తలెత్తిన ఆన్లైన్ భూ సమస్యలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయి గోస పడుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ లక్షల్లో కడతానని హామీలిచ్చి వేలల్లో కట్టినా వాటిని కూడా అర్హులైన పేదలకు కేటాయించకుండా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదలను వంచించడం దారుణమన్నారు. 24 గంటల కరెంటు ఎక్కడా రావడం లేదని, దీని పేరు చెప్పుకుని రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై ఇష్టానుసారంగా కరెంటు చార్జీల భారం మోపి వారికి నరకం చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన భృతి చెల్లింపు హామీని ఏళ్ళు గడుస్తున్నా అమలు చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల దాకా అప్పులపాలు చేసి నేడు ప్రతి మనిషిపై 1.58 లక్షల మేర అప్పు భారం మోపిన బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం నిలుపుకునేందుకు కొత్త పథకాల పేరిట ప్రజలకు టోపీ పెడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇవన్నీ కష్టాలు తొలగిపోవాలన్నా, బీసీ, బడుగు వర్గాలకు రాజ్యాధికారం దక్కలన్నా మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. ఈ దిశగా రాష్ట్రంలో ఎక్కడికక్కడ అన్ని వర్గాల ప్రజలంతా ముందుకొచ్చి టీడీపీకి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. బీసీలకు పెద్దపీట వేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా మేరకు చట్ట సభలలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా తెలంగాణ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం సాధ్యమేనని కాసాని జ్ఞానేశ్వర్ ధీమా వ్యక్తం చేశారు.

**కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టిడిపిలో చేరిన దేవరకద్ర నియోజకవర్గ కుల సంఘాల నాయకులు**

టిడిపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మెట్టు కాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవర కద్ర అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన డి.జనార్ధన్ నాయుడు, డి.రవి కుమార్, టి.కృష్ణయ్య, వి.రవి, శ్యా మ్సన్, బాలస్వామి, పురుషోత్తం, నవీన్ నాయకత్వంలో వివిధ బిసి కులాలకు, పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.